

బాలకవి - పద్యం

పూర్వం మనదేశంలో ఒకగొప్ప కవి ఉండేవాడు అతడు ఎంతో మంచివాడు. పెద్దపెద్ద సభలలో మాట్లాడేవాడు. గొప్ప గొప్పవిద్యాలు వ్రాసేవాడు అతనికి చిన్నతనంలోనే కవిత్వం వచ్చింది. అతని తండ్రికూడ పెద్ద కవే మీ కొడుకు చాలా గొప్పవాడని ఎవరేనా అంటే మీరు పొఱపాటు తలుస్తున్నారు వాడు పట్టి పాషురుడు అని చెప్పేవాడు. అతనిని అందరు గౌరవిస్తూంటే ఇతను తిట్టుతూయుండేవాడు. అది అతనికి నచ్చలేదు. తనతండ్రి తిట్టుతున్నాడని చాలకోపం తెచ్చుకున్నాడు ఇలాంటితండ్రియుంటే నేం చచ్చిపోతే నేమని తలచి అతనిని చంపేద్దామని తలచాడు ఒక పెద్దరుబ్బురోలు తీసికొని అటక మీద తండ్రి అన్నంతినేచోట కూర్చున్నాడు తండ్రివచ్చి భోజనం చేస్తూండగా తల్లి అతనిని ఇలా అడిగింది- "ఏమండీ - మన అబ్బాయిని అందరు గౌరవిస్తూంటే మీ రెందుకు తిడతారని"అడిగింది. "నువ్వు పొఱపాటు తలుస్తున్నావు. మన అబ్బాయిమీదనాకుమాత్రం ఇష్టంలేదూ? అందరూ పొగుడుతూంటే మనం లోపల సంతోషించాలి మనం వాడిని పొగుడుతే వాడు పాడైపోతాడు" అని అన్నాడు. అటకమీదనున్న మన కవి ఇదివిని గబగబాదిగి వచ్చి తండ్రిని ఇలా అడిగాడు. "నాన్నగారూ, తండ్రిని చంపుదామనుకొన్న వాడికి శిక్షఏమిటండీ? అని "నాయనా-అటువంటివాడికి కఠిన శిక్ష అత్తవారింట్లో అరునెలలు ఉండడమే" అన్నాడు కవి తండ్రి. అత్తవారింట్లో కడుపునిండాతింటూ

బా॥ చంద్ర - లక్ష్మణ్

కూర్చోమన్నందుకు తన తండ్రి తెలివితక్కువవాడనుకొని అత్తవారింటికి బయలుదేరాడు

అత్తవారింట్లో మొదటినాలుగు రోజులు పంచభక్ష్య పరమాన్నాలతో పెట్టారు తరువాత తగ్గించేశారు ఒక వారంరోజులు పోయాక దూడలు కాసిరమ్మన్నారు ఇప్పుడు తెలిసింది మన బాలకవికి తండ్రి చెప్పిన మాటలో గిజం. రోజూ అతనిభార్య పన్నెండు గంటలకి పొలంలోకి అన్నం తీసుకొని పోయేది. ఇలా మూడు నెలలు గడచిపోయాయి. బాలకవి పొలంలో పెద్దపెద్ద కావ్యాలు రాస్తూయుండేవాడు. ఒకరోజున భార్య అతనితో ఇలా అంది. "అందరు నోములు నోచుకుంటున్నారు. నాకు పాతిక రూపాయలిస్తే నేనూ నోచుకుంటా" బాలకవి దగ్గర ధనం లేదు అతడు వ్రాసిన కావ్యం తప్ప అతని దగ్గర ఏమీ లేదు. అతని కావ్యంలో ఒక పద్యంఇచ్చి దీనిమీద తాకట్టు పెట్టి డబ్బు తెచ్చుకోమన్నాడు.

ఆమె అది ఒక కోమటి భార్య వద్దకు తీసుకొనిపోయి దానిమీద ఏబది రూపాయలు తెచ్చుకొంది ఆకోమటి ఆమెభర్త ఊరువెళ్లాడు. అతడు వెళ్లి నాల్గు సంవత్సరాలయింది అతను వెళ్లేటప్పటికి ఆమె గర్భవతి. ఇలా కొంతకాలం గడిచిపోయింది కోమటి దేశదేశాలు తిరిగి తిరిగి పదహారుసంవత్సరాలకి తిరిగివచ్చాడు అర్ధరాత్రి ఇంటికి వచ్చాడు కిటికీలోంచి చూసేటప్పటికి మంచంమీద ఒక మగవాడు ఒక స్త్రీ అతనికికనుపించారు తన భార్య కులట అని తలచాడు. వెరటిత్రోవనుఇంట్లోకి పోయి భార్యను చంపుదామని కత్తి ఎత్తేసరికి, గోడమీదనుంచి ఒక తాటాకు పడింది. అది చూశాడు. దానిమీద "తొందరపడి ఏపనియు చేయరాదు" అని ఉంది. అది చూచి కత్తి పాజేసి భార్యను లేపి ఆ మంచంమీద ఉన్నవాడు తన కొడుకని తెలుసుకొన్నాడు. ఆపద్యంరాసిన మన కవిని రప్పించి ఆయనకు కావలసినంత ధనం ఇచ్చి గౌరవించాడు.

శాస్త్రిగారి అఱగొఱ జ్ఞానము

ఊరికి ఉత్తరాన ఉయ్యాల వాడలో, ఉద్దండశాస్త్రిగారు దండధరుని వలె ఉండెవారు ఆ శాస్త్రిగారు చిన్నతనములో చిన్నచదువు నేర్చుకొన్నారు. గొప్పగా చదువుకోలేదు. అందుచేత,చక్కగా తెలిసిన పండితుఁడు కాడు. బొత్తిగా తెలియని పండితుఁడుకూడకాదు తెలిసీ తెలియని పండితుఁడు "పేరుగొప్ప ఊరు దిబ్బ" యున్నట్లు ఉద్దండశాస్త్రిగారిని దేవుఁడు ఉత్తదండుగ మారిగా పుట్టించినాడు

"అల్పవిద్యో మహాగర్వి" యన్నట్లు ఆ మాత్రపు అఱగొఱ జ్ఞానానికే మహాపండితుండనని గర్వించేవాఁడు ఈ ఉద్దండ పండితుండుకంటె బండితుండు చాలమేలు ఏలయనఁగా "నాయింటికి నేనే పెద్దను పిల్లికిపెట్టరా లింగనామాలు" అన్నటు దేనికైనా అర్థము తెలియకపోతే తెలిసినవారి నడిగి తెలిసికోడు. అట్లుతెలిసికొనుట తనకు చిన్నతనమని భావిస్తాడు దేనికైనా తన్నే యితరులాశ్రయింపవలయును శాస్త్రి తానుమాత్రము యితరుల నాశ్రయింపరాదు అనెడి ధీమాతో నుండువాఁడు అర్థము తెలియకుండిన తాళ్ళపాకమువారి కవిత్వము కొంత తన కవిత్వము కొంత" చేర్చి అర్థానికి విపరీతార్థము చేసికొనెడివాఁడు. ప్రాణముపోయినా సరే,"యితరులను మాత్రము అడుగడు

శాస్త్రిగారికి ఒకదినము తీవ్రమైన కడుపు నొప్పి వచ్చినది బాధకు భరింపలేక శిష్యునొకనిని బిలిచి మందు తెమ్మని వైద్యుని

కాళిహస్తి చెన్నరాయఁడు

నింటికిబంపెను వైద్యుడు "లంకణం పరమౌషధం" కనుక ఈదినం లంకణము చేయుమని చీటి వ్రాసి పంపెను శాస్త్రిగారు వైద్యునిచీటి చదువుకొన్నారు కాని లంకణమంటే అర్థము కాలేదు. వైద్యుని అర్థము అడిగితే తన గౌరవ కిరీటము పోవునని "లఁకణమంటే" "లంఘించుటగదా!" యని హనుమంతుడు సముద్రాన్ని లంఘించినట్లు, తన యింటి అరుగుమీదికి, క్రిందికి యెగిరి యెగిరి వెలకిల పడినాడు శాస్త్రిగారు యెగిరితే కడుపునొప్పి యెగిరిపోతుంది అనుకొన్నాడు. వైద్యుడుఒకటిచెప్పగా తనకర్థము తెలియక, మరొక విపరీతార్థము చేసినాడు అందుచేత కడుపునొప్పి బాధ యెక్కువైనది కాని తగ్గలేదు "లంకణ" మంటే ఉపవాసము చేయుట. అనగాతిండి మానివేయుట. వైద్యుడు ఉపవాసము చేయమంటే శాస్త్రిగారు యెగిరియెగిరి వెలకిల పడినారు.

పిమ్మట శాస్త్రిగారికి బాధ యెక్కువైనది మరల వైద్యునింటికి శిష్యుని మందుకు పంపినారు శిష్యుడు శాస్త్రిగారికి కడుపు నొప్పి అధికమైనదని చెప్పగా, వైద్యుడు యీదఫా "కంటకారి" కషాయము కాచుకొని త్రాగమని, చీటి వ్రాసిపంపెను. శాస్త్రిగారు చీటి చదువుకొని "కంటకారి" అంటే యేమో అర్థము తెలియక నోరు తెఱచినాడు. ముందే ముసలివాడగుటచేత బాధ యెక్కువైనది "కంటకారి" అంటే తెలియక స్వంత కవిత్వము చేయ మొదలు పెట్టినాడు. "కంటక + అరి=కంటకారి, అని పదవిభాగము కంటకము అనగా ముల్లు. అరి అనగా శత్రువు ముల్లుకు శత్రువు చెప్పు (పాదరక్ష) కనుక, పాతచెప్పును కషాయము కాచుకొని త్రాగవలయు"నని విపరీతార్థము చేసుకొని సంతోషించినాడు తన వాక్యమే, వేదవాక్య మనుకొని పాతచెప్పు కషాయమును త్రాగి, చెప్పకనే శాస్త్రిగారు వైకుంఠయాత్ర చేసినారు. "నాచేతిమాత్ర వైకుంఠ యాత్ర" అన్నట్లు అయినది శాస్త్రిగారు సంస్కృతపండితుఁడు గదా! యని వైద్యుడు సంస్కృతపు పదములు వ్రాసిపంపినాడు అఱగొఱజ్ఞానముగల దురభిమాని బండితుండని మాత్రము తెలియదు పాపము! "కంటకారి" అనగా అదొక వనమూలిక. దానినే "వాకుడుచెట్టు" అని అంటారు. వాకుడుచెట్టు కషాయమును త్రాగమంటే, శాస్త్రిగారు నేనే సర్వజ్ఞుడనని, స్వంతకవిత్వముతో విపరీతార్థముచేసి, విపత్సముద్రములో విపరీతముగ మునిగిపోయినారు. మరల లేవనేలేదు శాస్త్రిగారి అఱగొఱ జ్ఞానము, దురభిమానము, ఎంతపనిచేసినది!!

ఎవ్వరుగూడ, తెలిసీ తెలియని చిన్నచిన్న తెలివికీ, అఱగొఱ జ్ఞానానికీ, "మా కన్నియు తెలియునులే" యని గర్వించుట ప్రమాదకరమని పెద్దలు చెప్పెదరు.

కష్టఫలి

తోటలో మడకలుదేస్తున్న తోటమాలి రామదాసుకు పొద్దునకంచి 'టక్' 'టక్' మంటూ బూట్లచప్పుడు వినిపించె పరికి పనదిరిగి చూచాడు కళ్లకిబోడు, కాలికి బూటు, పాంటు, కోటు ధరించిన వొక పెద్దమనిషి, తన వైపుకే వస్తున్నట్లు కనిపించింది వెంటనే రామదాసు లేచి మట్టి, గిట్టి దులుపుకొని వొక్కనమస్కారం చేశాడా పెద్దమనిషికి

ఇదిగో రామదాసుని నీకేనా ?

అవునుబాబూ! నన్నే రామదాసంటారండి

అయితే రామదాసూ! ఇలా చూడు - నీవు యిప్పటికి పది సంవత్సరాలకిందట రాజా రామపాలెంజమీందారుగారితోటలో తోటమాలి పనిచేశావు జ్ఞాపకమున్నదా ?

అయ్యా బాబూ! జ్ఞాపకమెందుకు లేదండి! ఆ మహారాజును మఱచిపోదామన్నా మఱచ వచ్చేవారటండీ కాని వారు మందు తినడానికని ఇంగ్లాండు పోయారు కదండీ వారు అక్కడే

- వారు అక్కడే మరణించారు

హరి హరీ. అయితే మీరుండిబాబు మీరు వారికేమైనా బంధువులా ?

కాదు. నేను వారి వకీలును రాజాగారు మరణించేముందు వొక విలుకానూ వ్రాశారు

అయ్యా! వారు చాలా ధర్మాత్ములండి మా వూరుతోవున్న పిల్లలబడికీ, ఆసుపత్రికి చాలా డబ్బిచ్చారండి. అటువంటి మా రాజాలు యిక పుట్టరండి చేయెత్తి దణ్ణంపెట్టాలి ఎప్పుడూ వన్నొక కంట కనిపెట్టి వుండేవారండి

రామదాస్! నీవు చెప్పినది యదార్థం వారి విలుకానూలో యిదిగో యీ పంచి నీ కివ్వమని వ్రాసినారు. ఈ ధనం నీ వృద్ధాప్యములో భాగా అక్కరకువస్తుంది అంటూ వకీలు పంచి రామదాసుచేతికివ్వగా రామదాసు కణుకుతున్న చేతులతో దాని సందుకొని వకీలుగారి కొక నమస్కారంచేసి తన గుడిసెలో దూరాడు గుడిసెలోకిపోయి రామదాసు శాపీగా కూర్చుని లెక్కపెట్టాడు సరిగా రెండు వేల రూపాయలు కొంత సేపటివరకు అతని కన్నుల నతకే నమ్మలేకపోయాడు తన భాగ్యరేఖ వొక్కసారిగా యిలా బయట పడుతుందని అతడు కలలోగూడా అనుకొని వుండలేదు

రాజారావుపొలం సీమ దొరతనపు మందుకొరకు ఇంగ్లాండుపోతూ తనజమీందారీ కౌల్యాలు చూడడానికై వొకగుమాస్తాను నియోగించారు గుమాస్తా వచ్చిన కొద్దిరోజులకే రామదాసుని పనిలోనుంచి తొలగించాడు అక్కడనుండి రామదాసు పాట్ట చేతితో పట్టుకొని నాకరీకొరకు వెదకుతూ వెలకు పది రూపాయల జీతమీద శంకర్ అనే వొక నేటుగారి తోటలో పనిచేయడానికి పదిరాడు

రూపాయలపంచి దొరకగానే రామదాసు బుర్ర పెద్ద రైల్వే జంక్షనైంది అనేక ఆలోచనలు వస్తున్నవి కొన్ని పాక్షికగా వెళ్లిపోతున్నవి కొన్ని వొక దానితో వొకటి ఢీ కొంటున్నవి ఆ పగలంతా అతనికేమి పనిచేయాలన్నా పాలుపోలేదు ప్రొద్దు వాటారింది చరమభానుని అరుణకాంతులు దిశావలయాన్ని ఆక్రమించాయి కనుకంత సంతకులు కిలకిలా రావములకు లాయములు దెమరలినవి ప్రొద్దు క్రుంకుతున్నకొద్దీ రామదాసుకు భయము మెక్కువైంది ఇంటికి తలుపు ద్వారబంధము, ఇంట్లో పెట్టెలేదూగానీ యేమీ లేవు ఈ ధనాన్నంతా యెక్కడదాచేది మా యజమాని శంకర్‌గారి పనూరుడు యింట్లో యేమున్నా బ్రతకనివ్వడు. ఎప్పుడూ వారుడిసెలో దూరి కేవులాడుతూనే వుంటాడు ఏది కనపడినా యెత్తుకు చక్కా బోతాడు వీడితో వేగలేకుండా వున్నాను ఈధనాన్ని యిక్కడదాచాడా యిప్పుడే మాయంచేస్తాడు. కాన యీ పంచిని గుడిసెలో ఎంతమాత్రము దాచరాదు చీకటి పడేసరికి వారు వెక్కడైనా దాచి ప్రొద్దున్నే యజమానిగద్దె సెలవుతీసుకొని మా వూరు వెళ్లి నా జీవితములో మిగతా కాలాన్ని ఏ వొడిగుడుపులు లేకుండా గడపుతాను

ఇలా అనుకొంటుండంగానే చీకటిపడింది రామదాసు పంచి తీసుకొని తోటలో వున్న పెద్దమర్రిచెట్టువద్దకుపోయి నళుముఖాల పొరజాచాడు ఎక్కడా అలికిడి లేదు వెంటనే ఆ చెట్టులోఅలో ఆ పంచి దాచి గుడిసెలోకిపోయి ముసుకుపడన్నాడు పాపం అమాయకపు రామదాసు తాను

ఆంధ్రమహిళా ఉద్యమానికి అపారమైన సేవచేసి ఇటీవలనే దివంగతురాలైన శ్రీమతి బొడ్డుపల్లి బాలాత్రిపురసుందరమ్మగారు (గుంటూరు)

చేసినపని యెవరూ చూడలేదనుకొన్నాడు కాని శంకర్‌కొడుకు అడుకోవడానికి వచ్చి దూరాన్నుండి రామదాసు చెట్టు యెక్కడం చూచాడు వెంటనే వొక చెట్టుచాటున నక్కి రామదాసు గుడిసెలోకి పోగానే చెట్టుపైకియెక్కి పంచి తీసుకొని యింటికి పోయాడు

పంచి చూడగానే శంకర్ ఆశ్చర్యపడి ఎక్కడిదిరా పంచి అని కొడుకుని ప్రశ్నించాడు

నాన్నా! మనతోటమాలి రామదాసు దీన్ని వొకతోట దాచాడు నేనుచూచాను పెదలకుండా ఎత్తుకువచ్చాను అంతే

శంకర్ లెక్కించాడు సరిగా రెండు వేలు రామదాసు యీ ధనాన్ని యెక్కడో దొంగిలించి వుంటాడు

"రవి"

లేపంటే ఆ మట్టిముండాదాని కింతద్రవ్యమెక్కడిదనుకొన్నాడు శంకర్ వెంటనే కొడుకుని పిలిచి ఒరే! పంచి యిక్కడే పెట్టి నీవుపోయి పండుకో మన్నాడు శంకర్ పంచి తీసుకొనిపోయి యెక్కడో దాచి వచ్చి భోజనముచేసి పండుకొన్నాడు

రాత్రి పదిగంటలకు రామదాసు శంకర్‌వద్దకువచ్చి అయ్యా! నేను తొందరపనిమీద మావూరు వెళ్ళవలసి

పేటపాలెం కాస్తవ్యులు శ్రీ సభినం రామసుబ్బారావుగారు— గుంటూరుజిల్లా బోడ్డుకర్రపుప, ఇటీవల, ఆంధ్రవిశ్వ విద్యాలయం సెనేట్ సభ్యులుగా యెన్నికైనారు

వచ్చినది తిరిగి యెప్పుడు వస్తానో చెప్పలేను నేను లేపుప్రొద్దునే వెళ్లాలి నాకు రావలసిన దేదో లెక్కజూచి యిప్పిస్తే వెళ్లివస్తా నన్నాడు

ఇంత తొందరేమిటోయ్ అన్నాడు శంకర్ తొందరేనండి మా వూరునుండి ఉత్తరము వచ్చినది త్వరగా బయలుదేరి రమ్మని మీరు భయపడకండి పాధ్యిమైనంత తొందరలో తిరిగి రావడానికి ప్రయత్నిస్తాను

శంకర్ వెంటనే గుమాస్తాను పిలిపించి అతనికి రావలసిన డబ్బంతా యిచ్చి యిలా అన్నాడు చూడు రామదాసూ! సౌగ్యమైనంత త్వరగా రావాలి ఈ వృద్ధాప్యములో యింత సజావయిన ఉద్యోగం నీకింకెక్కడా దొరకదు. నీవప్పుడు తిరిగి వచ్చినా నీ ఉద్యోగం నీకిస్తాను వెళ్లి రమ్మన్నాడు

రామదాసు వేపురనే లేచి పండాచట్టే పట్టుకొని తెల్లవారేసరికి తన స్వగ్రామం వెళ్ళిపోయాడు.

కారెడు ప్రొద్దెక్కినతరువాత కొడుకు శంకర్‌వద్దకువచ్చి నాన్నా! పాపం రామదాసెంత బాధపడ్డాడో! పంచి కనిపించకపోయేసరికి అతని ప్రాణా లెగిరిపోయి వుంటాయి.

అరే! అంతేనట్రా. ఇంకా పంచి కనిపించడమే! దాన్ని కనుక్కోవడానికి వాడి అబ్బదిగి రావాలి

ఎక్కడ దాచావు నాన్నా

ఒరే! ఎవరితోనన్నా చెప్పుకాకు పంపుత్తా మనతోట వున్నదే అతోటలో పెద్ద మర్రిచెట్టు లేదుట్రా ఆ చెట్టు తొఱ్ఱలో దాచాను.

అరె! అరె! అయ్యో! నాన్నా! అక్కడ వుంటేనే నేను దాన్ని ఎత్తుకు వచ్చానే! తిరిగి అక్కడే యెందుకు దాచావే ఇకనేం రామదాసు చక్కగా మూటతీసుకొని గోవిందశాలువా పొడుకొంటూ వెళ్ళి వుంటాడు.

ఈమాట వినేసరికి శంకర్‌కు ఒడలంతా తేళ్లుప్రాకినట్లయింది.

—హైదీనుండి.



పన్నెండు సీసాలు కలిగిన
క్రొత్త ప్యాకింగులో
జామా ఆయిల్
ప్రత్యేకపెట్టబడుతున్నది
కంటెయినర్ కాస్ట్
"జామా ఆయిల్" అనే పేరు సీసామీద
ఉబ్బుగా ఎంబోసు చేయబడివుండటం చూచుకొని,
అసలైన పరుసను మీరుకొనేట్లు రూఢిపరచుకోండి
పడేళం, దద్దులకు జామా ఆయిల్
ప్రతిచోట అమ్మబడుతుంది.
అమర్‌చంద్ శోభాచంద్
అన్నిరకాల ఫార్మస్యూటికల్ కెమికల్సు
మందుదినుసులు సిద్ధౌషధములు డీలర్లు
95 నైనియప్పనాయక్ వీధి, పార్కుటౌన్, మద్రాసు.

EVEREST P.S.I-TL

పసి పాపట
గిలకలను
ప్రేమింతురు



వీరందరు ప్రేమించునది
పార్లేవారి
పెప్పర్‌మెంట్లు
మరియు
టోఫీలు
ఘోకోసుతో తయారయినది.